


# కౌముది పై మీ ప్రతిస్పందన

నెలలో మొదటి తారీకు వచ్చింది. వెన్నెల వచ్చేసింది..! అప్పుడే శేషేంద్రశర్మ గారి గురించి వేసేశారే..! అదీ సంపాదకత్వం అంటే..!

*- తటవర్తి జ్ఞాన ప్రసూనాంబ, హైదరాబాదు*

కౌముది చుశాను. శేషేంద్ర గురించి అంత తక్షణమే, చక్కగా కవర్ చెయ్యడం బావుంది. మీ మెమొరీస్ కూడా బాగా వచ్చాయి. అభినందించడానికే ఈ ఈ- లేఖ..

*- అఫ్సర్, విస్కాన్సిన్, అమెరికా*

కవర్‌పేజీ కేప్షన్ అదిరిందండీ.. సున్నితంగా, సుస్పష్టంగా ఉన్న ఇలాంటి పదాలు ఎంతో బావుంటాయి.. భావుకతకి ప్రతి రూపాలుగా అనిపిస్తాయి

*- నందన్ కుమార్,కరోనా, కాలిఫోర్నియా*

I am delighted to let you know that your/our KOUMUDI is becoming more and more beautiful with each new issue☺ I generally read Telugu articles, stories, poems, etc with a critic's mind and am known in my circles that I always try to throw bricks at literary works of many writers. But, I am here to say that I have all my praises for the articles/stories that I have read so far in June 2007 issue of KOUMUDI. Here are my comments,

1. Mr. JUBV Prasad's article "Vamsa Vruksham – Family Tree" in 'Astram' column is just superb and is very well written. It is so hilarious that I kept on laughing for quite a long time. This article reminded me my own struggles in coming up with our "Family Tree" for our kids' school projects. Looks like this "Family Tree" project is quite popular in many elementary/middle schools in US. If you give us articles of this type, then there is no need for us to join in any "navvula clubbu"☺. I will have to go read previous columns of 'Astram'.
2. Thanks to Sri Satyam Mamdapati garu for high lightening the lighter/humorous side of my life inspiration, that is the great SriSri garu. People will know from this article that the writers that write "nippulu cherige kavitalu" also have plenty of sense of humor in their lives. I really enjoyed this article too.
3. I have no hesitation in saying that Sri Vanguri Chitten Raju's article "naatakaalu – naanaa avastalu" is also very hilarious and made me to have good laughs many times while reading the articles. I need to read his other columns too. By the way, I wish him and other organizers of first "America Telugu Naatakostvam" in San Antonio. I will try to attend that even.

These are my comments for now, and I will write more after I have had a chance to read other articles, stories, poems, essays, etc. in June 2007 issue of KOUMUDI.

- ***Regards, Surya Rao USA***

ఇప్పుడే కవితలు చదివాను. చక్కని తెలుగు నుడికారం ఆహ్లాదకరంగా వుంది. చదవడానికే ఇంత వుంటే, సమకూర్చడం ఇంకెంత పనో. సంపాదకుల శ్రద్ధ, ఓపిక తలచుకుంటే, అభినందించకుండా వుండలేను. వస్తువైవిధ్యం, ఎంపిక విషయాల్లో మీ కృషి అభినందనీయం. నా పుస్తకం, నాస్నేహితురాలు సాయిపద్మ పుస్తకం మీద రాసిన సమీక్షలకి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను.

*- నిడదవోలు మాలతి.*

గుంటూరు శేషేంద్ర శర్మ గారు దివంగతులైన 24 గంటల్లోనే మీరు సమర్పించిన నివాళి వ్యాసం బాగుంది. అమెరికాలో ఉండికూడా ఇంత త్వరగా దినపత్రికల వేగంతో మీరు ఇలాంటి వ్యాసాలు అందించడం అభినందించదగ్గ విషయం..

*- కేతవరపు సత్యవాణి, డిట్రాయిట్*

వంగూరి ఫౌండేషన్ వారి బహుమతి పొందిన కథల్లో నిర్మలాదిత్య గారి కథ కొత్తరకంగా వుంది. కథని నడిపిన తీరు, ముగించినవిధానం అద్భుతం. చివరంటా నడిపించే కథనం హైలైట్. రచయితగారికి కంగ్రాట్స్..

*- ఎ.వి.ఆర్. కృష్ణమూర్తి - కేంబ్రిడ్జ్, యు.కె*

ప్రియ ఆదిరాజు గారి కథ కడుపుబ్బా నవ్వించింది. తారు మారవుతున్న తూర్పు, పశ్చిమ సంస్కృతులకీ అద్దం పట్టింది. ఈ టాపిక్ మీద చాలా మంది రాసినా రచయిత్రి ఎంపిక చేసుకున్న సంఘటనలు కొత్తగా ఉన్నాయి.

*- సంధ్యా రాఘవ్, బెంగుళూరు*

బహుమతి కవితలు అంతగా బావోలేదు. మరి అమెరికా రచయితల నుంచీ అంతకంటే మంచి కవితలు రాలేదేమో.. చాలా పేలవంగా వున్నాయి.

*- శృంగారం శ్రీనివాసా చార్యులు , విజయవాడ*

గొర్తి బ్రహ్మానందం, గోపాల్ నేమాన గారి కవితలు రెండూ హృదయానికి హత్తుకునేలా వున్నాయి. మీ కవితల ఎంపిక చాలా నచ్చింది.

*- ఐ.వి.శంకరరావు , పసడినా, కాలిఫోర్నియా*

సీరియల్ చాలా ఉత్కంఠతతో సాగుతోంది. స్త్రీ హృదయపు లోతుల్ని సున్నితంగా స్పృశిస్తున్నారు రచయిత్రి. ఎప్పుడో 40 సంవత్సరాల క్రిందట చూసిన సావిత్రి, జమున సినిమా నాదీఆడజన్మే గుర్తుకొస్తోంది. రచయిత్రి గారి శైలికి జోహార్లు..

*- కొడాలి విజయలక్ష్మి , బరంపురం, ఒరిస్సా*

ఈ నెల అలనాటి ఆణిముత్యంలో శ్రీపతి గారి కథ హృదయం ద్రవించేలా ఉంది. అన్ని సంవత్సరాల క్రిందటే ఇంత కథ చెప్పడంలో, శైలిలో కొత్తదనం ఉన్న కథలు వచ్చాయి అని తెలుసుకుని ఆశ్చర్యపోయాను. కొత్తగా కథలు రాస్తున్న వాళ్ళకి మీరు అందిస్తున్న ఈ - ఆణిముత్యాలు కరదీపికలుగా ఉపయోగపడతాయి..

*- ఐర్నేనిలక్ష్మీకాంతా రావు - క్వీన్స్, న్యూయార్క్*

గొల్లపూడి గారి కాలమ్ చాలా ఆలోచనాత్మకంగా ఉంటోంది. కొన్ని దశాబ్దాలుగా కాలమ్ స్పెషలిస్ట్‌గా పేరు తెచ్చుకున్న గొల్లపూడి గారి శీర్షికని కౌముదిలో చదవడం చాలా గొప్పగా అనిపిస్తోంది..

*- పోలవరం సూర్యమణి , ఆస్టిన్, టెక్సాస్*

My family is immensely enjoying reading Koumudi every month. You are taking us to golden '60s with your topics. Very grateful for that. You are doing yeoman service by your write-ups about Telugu entrepreneurs. May suggest one more name? He is <<….>>. We are classmates from AU College of Engineering (1959-64 batch). His details are:<….>>>

***Gurunath Rao Dikkala, BE (Hons), DBM, DBIM, SMCSI***
***Chief Engineer (Retd) in ACC-Babcock Ltd, Durgapur***

ఆ పాట మధురం శీర్షికకి శేషేంద్రశర్మ గారి పాటని నేను ఉదహరించడం..సరిగ్గా అప్పుడే ఆయన కాలధర్మం చేయడం..యాదృచ్ఛికమే ఐనా ఆయన లేరన్న వార్త చదివి చాలా విచారించాను.. ఆయన కవితలన్నీ కళ్ళముందు కదిలాయి..

*- కొల్లి రఘునాథ్, ఢిల్లీ*

I have read the article about “Shankarabharanam” . Its pretty good. Thanks ***- Roopa***

Saw that Bali is featured in this month's issue. I would like his and astram author's email and/or phone numbers if you don't mind. Bali is a great artist and I read Prasad's astram last week on Sankarabharanam and was very impressed with point of view. Koumudi continues to impress and please.Regards, - ***Surendra***

జూన్ నెల ముఖచిత్రం బావుంది.

ప్రసాద్ గారి ‘అరకొర విలువల‘ శంకరాభరణం, దానిమీద దెందుకూరి గారి లేఖ చదివాను. ప్రసాద్ గారు సరిగానూ, తార్కికంగానూ విమర్శించారు.. వినోదం కోసమే కావొచ్చు, తప్పుల తడిక సినిమా తీస్తే చూడ్డానికి అస్సలు బావుండదు. ఇక్కడ పూర్తిగా చెత్త సినిమా గురించి విమర్శిస్తే అది వేరు. అంత మంచి సినిమాలో ఇలాంటి తప్పులేంటి అని విమర్శించడం వేరు..జ్ఞానం, అజ్ఞానం రెండు మన ముందు ఉంటాయి. ‘రామాయణ విష వృక్షమూ‘ ఉంటుంది.‘రామాయణ విషవృక్ష ఖండనా‘ ఉంటుంది. దేన్ని అంగీకరించాలో, దేన్ని తిరస్కరించాలో తార్కికంగా పాఠకులే లోచించుకోవాలి. (అన్ని సార్లు రాముడ్ని తిట్టినా, తిట్టినప్పుడైనా తలచుకున్నందుకు ‘పుణ్యం‘ మూటగట్టుకున్నారు రంగనాయకమ్మ గారు. మరి తిట్లకి పాపం మూట కట్టుకోలేదా? తిట్టడం ఎన్ని సార్లైతే అన్ని పాపాలూ, తల్చుకోవడం ఎన్ని సార్లైతే అన్ని పుణ్యాలూ అన్న మాట!!)

*- భూషణ్, హోసూరు, తమిళనాడు*

This has reference to the article - Astram - published in Koumidi of May 2007.
I personally feel that you have wasted FOUR pages of your precious magazine by publishing the "TRASH OPINION / ANALYSIS" of Mr. Prasad on the film "Sankara Bharanam.
It is sheer waste of all resources to publish such articles and request you think twice before you publish such opinions / analysis.

***-Ganti Subba Rao, Doha, Qatar***

Seshendra gaarimeeda addepalli article bagundi..Intha fast gaa vesesaru..

***- Perugu Ramakrishna, Nellore***